# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము - యువజన సర్వీసుల శాఖ
కృష్ణాజిల్లా, విజయవాడ

# ఆహ్వానము

ప్రపంచ మాతృ భాషా దినోత్సవమును పురస్కరించుకొని
రాష్ట్ర యువజన సర్వీసుల శాఖ, ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యములో
తేది. 21-02-2022, సోమవారము ఉ॥ 10.30 ని॥లకు
విద్యార్థులకు సాహిత్య సదస్సు

**అంశం : తెలుగు భాషా పరిరక్షణ - ఆవశ్యకత**

ముఖ్యఅతిథి
**డా॥ జి.వి. పూర్ణచంద్ గారు**
కార్యదర్శి, కృష్ణాజిల్లా రచయితల సంఘం

ఆత్మీయ అతిథి
**డా॥ పాలపర్తి శ్యామలానంద ప్రసాద్ గారు**
కాశీకవి, అచ్చ తెనుగు అవధానశేఖర, కళారత్న

వేదిక: గ్రంథాలయము (రీడింగ్ రూమ్)
కాకరపర్తి భావనారాయణ కళాశాల, కొత్తపేట, విజయవాడ - 1

అధ్యక్షులు: **డా॥ వి. నారాయణరావు** గారు
ప్రిన్సిపల్

నిర్వహణ
**తెలుగు విభాగము**

ESTD - 1965
**కాకరపర్తి భావనారాయణ కళాశాల**
(స్వయంప్రతిపత్తి)
కొత్తపేట, విజయవాడ - 1

**జిల్లా యువజన సంక్షేమాధికారి** కృష్ణాజిల్లా - విజయవాడ

ప్రపంచ మాతృ భాషా దినోత్సవమును పురస్కరించుకొని
రాష్ట్ర యువజన సర్వీసుల శాఖ, ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యములో
తేది. 21-02-2022, సోమవారము ఉ॥ 10.30 ని॥లకు
విద్యార్థులకు సాహిత్య సదస్సు

# నివేదిక

కాకరపర్తి భావనారాయణ కళాశాల తెలుగువిభాగము మరియు ఆంధ్రప్రదేశ్ యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో ది.21.02.2022, నాడు "తెలుగు భాషా పరిరక్షణ-ఆవశ్యకత" అనే అంశంపై సాహిత్య సదస్సు నిర్వహించినాము. ముఖ్యఅతిథిగా, కృష్ణా జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి,డాక్టర్ జి.వి.పూర్ణచంద్ గారుహాజరైనారు. సభనుద్దేశించి వారు మాట్లాడుతూ, తెలుగు భాష సాంకేతిక భాషగా ఎదిగినప్పుడే దాని మనుగడ కూడా సాధ్యమవుతుందని ప్రాంతీయ భాషలన్నింటిని జాతీయ భాషలుగా కేంద్రం గుర్తించాలని కొనియాడారు. అవధాని సాహితీవేత్త డాక్టర్ పాలపర్తి శ్యామలానంద ప్రసాద్ గారు మాట్లాడుతూ ప్రతి ఇంట్లో మాతృభాష వినియోగం పెరిగినప్పుడే భాష మనుగడకు ఢోకా ఉండదు అన్నారు. కాలానుగుణంగా వస్తున్న మార్పులు ఈ నేపథ్యంలో భుక్తి కోసం ఎన్ని భాషలు నేర్చుకున్నా మాతృభాషను విస్మరించరాదన్నారు. మనసుకు ఆలోచనలను అందించేది మాతృభాషేనన్నారు. అలాగే సమాజంలో విలువలు పెరగాలన్నా మాతృభాష ద్వారానే సాధ్యమన్నారు. మాతృభాషను నిర్లక్ష్యం చేసిననాడు సమాజ మనుగడ సైతం దెబ్బతింటుందన్నారు. సభాధ్యక్షులు డాక్టర్ వి.నారాయణ రావు గారు మాట్లాడుతూ తల్లిభాష మెదడు వంటిదని మెదడు సరిగా పని చేస్తేనే అన్ని అవయవాలు బాగా పని చేస్తాయన్నారు. మాతృభాషను గౌరవిద్దాం తీర్చిదిద్దుదాం అని చెప్పారు. ఈ సాహిత్య సదస్సుకు తెలుగు విభాగాధిపతి ఎస్.శివయ్య నాయక్ ,సీనియర్ అధ్యాపకులు డాక్టర్ జె.వి.చలపతి రావు గారు ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
యువజన సర్వీసుల శాఖ
స్టెప్ - క్రిషి - విజయవాడ
తెలుగు విభాగము
కె.బి.యన్. కళాశాల వారి సహకారముతో


B.Voc
KBN COLLEGE
GPS Map Camera
Vijayawada, Andhra Pradesh, India
Shop No 14,K. T. Road Vijayawada, Vinchipeta, Vijayawada, Andhra Pradesh 520001, India
Lat 16.524259°
Long 80.612004°
21/02/22 11:45 AM
Google

# తెలుగు సాంకేతిక భాషగా ఎదగాలి

**వన్‌టౌన్ (విజయవాడ పశ్చిమ):** తెలుగు భాష సాంకేతిక భాషగా ఎదిగినప్పుడే దాని మనుగడ సాధ్యమవుతుందని కృష్ణా జిల్లా రచయితల సంఘం కార్యదర్శి డాక్టర్ జీవీ పూర్ణచంద్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ యువజన సర్వీసుల శాఖ, కేబీఎస్ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని 'తెలుగు భాషా పరిరక్షణ – అవశ్యకత' అంశంపై సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ జీవీ పూర్ణచంద్ మాట్లాడుతూ ప్రాంతీయ భాషలన్నింటినీ జాతీయ భాషలుగా కేంద్రం గుర్తించాలని కోరారు. ప్రముఖ అవధాని, సాహితీవేత్త డాక్టర్ పాలపర్తి శ్యామలానందప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఇంట్లో మాతృభాష వినియోగం పెరిగినప్పుడే భాష మనుగడకు ఢోకా ఉండదన్నారు. సభ మధ్యలో మంత్రి



**జ్యోతి వెలిగిస్తున్న డాక్టర్ జీవీ పూర్ణచంద్, అవధానశేఖర, శ్యామలానంద ప్రసాద్**

గౌతంరెడ్డి మృతి సమాచారం రావటంతో సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు అందరితో నివాళులర్పింపజేశారు. తెలుగు విభాగాధిపతి శివయ్యనాయక్, సీనియర్ అధ్యాపకులు డాక్టర్ జేవీ చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

సాక్షి Tue, 22 February 2022
https://epaper.sakshi.com/c/66388694